# టెలీ రాగిణి



సి. ఆనందా రామం

[అనార్ రచించిన 'మిడ్ నైట్ కాల్' అనే కథ ప్రేరణతో...]

రాత్రి తొమ్మిదీ ఇరవై నిముషాలు?

హైదరాబాద్ నుంచి బొంబాయి వెళ్ళే విమానం 'బంయ్' మని శబ్దం చేస్తూ సాగింది ఆకాశమార్గాన. అప్రయత్నంగా చేతిలో కలం టేబిల్ మీద ఉంచాను.

నాకు శబ్దాలంటే చికాకు. అందులోనూ విమానం చేసే రొద మరీ చికాకు. ఆ సమయంలో నాకు కలం సాగదు. విమానం వెళ్ళిపోయాక అప్పుడు మళ్ళీ కలం చేతిలోకి తీసుకున్నాను.

ఫోన్ మోగింది! ఫోన్ రింగంటే మాత్రం నాకు అంతులేని అభిమానం. నా ఒంటరి జీవితంలో ఫోన్ మాత్రమే నాకు ఆత్మీయ అనుకొంటాను. రిసీవర్ తీసి "హలో" అన్నాను.

"ఇంకా వ్రాస్తున్నారా? కవితా, ఖండికా? లేక సినీ గేయమా?"

మధురమయిన కంఠం— అందులో చిలిపితనం చిందులేస్తూంది. ఈ ఫాన్స్‌కి వేళాపాళా లేదు. కొంత చికాగ్గా ఉన్నా కవిగా నన్ను ఆరాధించే అభిమానులతో, అందులోనూ ఆడపిల్లలతో మాట్లాడటం అదొక హుషారైన అనుభవం.

"ఎవరు మీరు?"

"ఇది చాలా దురన్యాయం!"

"అంటే?"

"మీకు చిరపరిచితురాలిని — మీరే ప్రాణంగా బతుకుతున్న దానిని— ఎవరు మీరని అడుగుతున్నారా?"

'మీరే ప్రాణంగా బతుకుతున్న దానిని' అన్న మాటలు నాకు చక్కిలిగిలి లాంటిది కలిగించాయి.

ఈ ఆడ ఫాన్స్ చేసే అల్లరి ఇంతా అంతా కాదు. తా మెవరో తెలిసే అవకాశం లేదు గనుక, ఫోన్‌లో ఎంత అల్లరయినా చెయ్యొచ్చనుకుంటారు.

తీరా ఎవరని అడిగేసరి కల్లా పకపక నవ్వుతూ డిస్కనెక్ట్ చేసేస్తారు.

"ఏమి టాలోచిస్తున్నారు, బుజ్జీ! ఇంకా నన్ను గుర్తు పట్టలేదా?"

ఈసారి నిజంగా ఉలికిపడ్డాను. బుజ్జి—మా ఇంట్లో చిన్నప్పుడు నన్ను ముద్దుగా పిలిచే పేరు. ఈ అమ్మాయికి ఆ పేరెలా తెలుసు?

"ఎవరో చెప్పండి."

"ఇవాళ క్లాసులో 'పారిజాతాపహరణం' పాఠం చెపుతూంటే బాయిస్ బాగా అల్లరి చేశారు. మాబాగా జరిగింది. లేకపోతే ఏమిటా పాఠాలు? 'లతాంతాయుధు సంగరంబునకు నుల్లాసంబు గర్పించు...' అనుకుంటూ... హవ్వ! క్లాసులో—అందులోనూ మగపిల్లలూ, ఆడపిల్లలూ కలిసి కూచున్న క్లాసులో చెప్పవలసిన పాఠాలేనా అవి?"

ఆ రోజు క్లాసులో జరిగిన అల్లరి గుర్తొచ్చి నవ్వు వచ్చింది. ఈ అమ్మాయి నా స్టూడెంటా? ఫోన్‌లో నవ్వే...

"ముసలి మాస్టర్లు అలాంటివి లొట్టలేసుకుంటూ చెపుతారు కానీ, మీకేం కర్మ? అలాంటివి దాటేం చెయ్యండి. ఆ మాత్రం అర్థం కాకపోదు..."

"నీ పేరేమిటి?"

"పేరులోన నేమి పెన్నిధి గలదు అన్నారు మీలాంటి కవే ఎవరో! ఏ పేరుతో పిలిచినా పలుకుతాను. అసలు మీ కిష్టమయిన పేరేమిటో చెప్పండి?"

"ఫస్టియరా? ఫైనలా?"

"వెకేషన్!"

నవ్వుతూ ఫోన్ పెట్టేసింది.

మరునాడు ఫైనలియర్ స్టూడెంట్ కళ నాదగ్గర కొచ్చింది. "సార్, హోమ్ అస్సైన్‌మెంట్ ప్రిపేర్ చేశాను. ఒకసారి తప్పులుంటే చూస్తారా?" అని గారాలు పోతూ అడిగింది.

రాత్రి ఫోన్‌లో పలకరించింది ఈ అమ్మాయే అయి ఉంటుందా? పరీక్షగా చూశాను. కొంచెం పక్కకి ఒరిగి మెడ వంచి అల్లరిగా నవ్వి, "ఏమిటి, సార్?" అంది. గుండె ఝల్లుమంది. వెంటనే భయమూ వేసింది.

"అక్కడ పెట్టి వెళ్ళండి. ఒకేసారి కరెక్ట్ చేసి ఇస్తాను" అన్నాను గంభీరంగా.

కళ నిరుత్సాహంగా "ఒకసారి వెరిఫై చేసుకుని ఇస్తాను, సార్!" అని పేపర్స్ తీసుకెళ్ళిపోయింది.

ముఖానికి పట్టిన చెమట తుడుచుకున్నాను. ఈ ఆడపిల్లలు దేవాంతకులు! వీళ్ళ విలాసపు చిరునవ్వులు నిజమని నమ్మకూడదు. మార్కుల కోసమో, అల్లరికో ఇలా నవ్వుతారు. అమాయకు లెవరైనా నిజమనుకుని కాస్త ముందుకు పోబోతే గభాలున పతివ్రతలైపోయి నానా అల్లరి చేస్తారు. పాపం, వర్మ నిలాగే సస్పెండ్ చేశారు. ఒక వంక కేరీర్ పాడు కావటం, మరో వంక అవమానం! వద్దుర, బాబోయ్! బతికుంటే బలుసాకు తినచ్చు. చ! పాత సామెత లేనా ఎప్పుడూ? బతికుంటే తెలుగు సినిమాలు చూస్తూ అయినా పడి ఉండచ్చు.

ఈ సినిమా వాళ్ళు ... చక్కని కథ తీసుకుంటారు. అందులో సాహిత్యమంతా లాగి పారేసి ఫార్ములాలో ఎలాగోలా ఇరికించేస్తారు.

పోనీ, ఆ ఫార్ములాలో అయినా కొత్తదనం చూపించకూడదూ?

డాక్టర్ కామాక్షి వెళ్తోంది—ఎక్కడికో? ఆవిడ ప్రొఫెసర్ గారిని కాకాపడుతూ కబుర్లు చెపుతుంది కానీ, నా బోటి వాళ్ళతో మాట్లాడదు. కొంపతీసి రాత్రి ఫోన్ చేసింది ఈవిడ కాదు కదా! నా వూహకి నాకే నవ్వొచ్చింది. కథలు రాసి రాసి మరీ డ్రమెటిక్‌గా ఆలోచిస్తున్నాను.

కాంటీన్‌కి వెళ్ళాను. ఆడపిల్లలూ, మగపిల్లలూ గుంపులు గుంపులుగా ఒక్కొక్క టేబుల్ ఆక్రమించుకుని కాఫీలకంటే ప్రధానంగా కబుర్లతో ఆనందిస్తున్నారు. ఒక్క క్షణం వాళ్ళను చూసి అసూయపడ్డాను — హాయిగా వాళ్ళతో కలిసి కేరింతలు కొడుతూ కాఫీ తీసుకునే యోగ్యత నాకు లేదు. లెక్చరర్ హోదా, కవిగా, రచయితగా సంపాదించుకున్న ప్రత్యేక గౌరవమూ అడ్డుపడతాయి. పేరు ప్రఖ్యాతులు సంపాదించుకోవడం చాలా కష్టం కానీ, తర్వాత అవి అనేక విధాల తిప్పలు పెడతాయి. పెరల్ బక్ వ్రాసింది 'అదర్ గాడ్స్' అని, ఈ సబ్జెక్ట్ మీద.

యూనివర్సిటీ స్థాయిలో విద్యార్థులు లెక్చరర్లకి పెద్దగా భయపడరు. గౌరవ ప్రతిపత్తులూ ప్రకటించరు. నన్ను చూసి ఒక చిరునవ్వు కొందరూ,

ఒక నమస్కారం కొందరూ పారేసి, మళ్ళీ ఎవరి గోలలో వాళ్ళు పడిపోయారు. ఈ రంగు రంగుల సీతాకోక చిలుకల్లో నాకు ఫోన్ చేసింది ఎవరయి ఉంటారు?

ఒక అమ్మాయి కనుబొమలు పైకెత్తి నన్ను ప్రశ్నార్థకంగా చూసినప్పుడు కానీ, నేను వాళ్ళవంక సభ్యత పరిహద్దులు దాటి చూస్తున్నానని అర్థం కాలేదు.

కాఫీ తాగకుండానే కాంటీన్ నుండి బయట పడ్డాను. మగపిల్లల నవ్వులు వినిపిస్తున్నాయి వెనుక నుంచి.

• • • •

రాత్రి తొమ్మిదిన్నర ప్రాంతం.

'బయ్' మంటూ సాగిన విమానం చప్పుడు. విసుగ్గా కలం కింద పెట్టాను. రిసీవర్ అందుకున్నాను. "హలో" అన్నాను.

"ద ఈవినింగ్ ఈజ్ స్టిల్ యంగ్!" అదే మధురమయిన కంఠం ఫోన్‌లో — అల్లరి కలిసిన నవ్వు గొంతు.

"అంటే?" అని అడగబోయాను. అంతలోనే నేను లెక్చరర్‌ననీ, నాకు తెలియనివి తెలియదని ఒప్పుకుని ఇతరులని — అందులోనూ చిన్నవాళ్ళని అడక్కూడదనీ, అన్నీ తెలిసినట్లు నటించాలనీ, అలా దబాయించాలనీ గుర్తొచ్చింది.

"ఎవరు మీరు?"

"చెప్పాను కదూ—మీకు చిరపరిచితురాలినని—అది సరేకాని, 'కొండమీది కోతి' సినిమాలో మీరు రాసిన పాట, "నువ్వంటే నా కిష్టం! — అదే మరీ, మరీ కష్టం — ఇలా సాగితే ఎంతో నష్టం!"— అదేం పాటండీ! ఇలా దోచుకుంటున్నారు జనాన్ని?"

నవ్వొచ్చింది. ఎందుకంటే ఆ పాట నేను మరీ అలా రాయలేదు. ఈ అమ్మాయి వెక్కిరించాలని మరి కాస్త వక్రీకరించింది. అయినా ఏం చెయ్యగలం? ప్రొడ్యూసర్లు ఏది పసందు చేస్తే అలా రాయాలి! లోకంలో డబ్బు అన్నింటితోపాటు సాహితీ విలువల్ని కూడా కొనెయ్యగలదు."

"నా పాట నచ్చని వాళ్ళు ఒకరైనా ఉన్నారన్న మాట! థాంక్స్!"

"అంటే లోకంలో అందరూ మీ పాటని తెగ పొగుడుతున్నారనా? తిట్టేవా ళ్ళెందరున్నారో రికార్డ్ చేసి వినిపించనా?"

"అలాగే! రికార్డు చేసి మా ఇంటికి తీసుకురండి!"


"అబ్బా! ఎంతాశ! ఈ రకంగా మీ ఇంటికి రప్పించుకుందామనా? ఒక వాగ్దానమిస్తే వస్తాను."

"ఏమిటది?"

"నన్ను పెళ్ళిచేసుకుంటారా?"

నేను సమాధానం చెప్పలేదు. 'పెళ్ళి' అనే రెండక్షరాలు విన్నప్పుడల్లా నా మనసు సీసం కరిగించి పోసినట్లు బండబారిపోతుంది — అదొక 'నైట్‌మేర్' నాకు!

"మాట్లాడరేమండీ! పెళ్ళికి సిద్ధపడరు కానీ, స్నేహానికి 'సై' అంటా రన్న మాట! ఆహా! ఏం గురువులండీ! అది పోనీయండి కానీ, మీ పాటలున్న




సినిమాకి మీ అన్నయ్యనీ, వదినగారినీ మాత్రం తీసుకెళ్ళారు. ఏం? మేము ఏ పాపం చేసుకున్నాం, బుజ్జిగారూ?"

ఈ సంబోధన — అన్నా వదినె లెవరో తెలిసి ఉండటం — నా చిన్నప్పటి పరిచయస్థులలో ఇంత అల్లరమ్మాయి ఎవరై ఉంటారు?

"నీ పేరు?"

"ఇప్పటివరకూ నన్ను ఫోన్‌లో విన్నారు—మీరే పెట్టండి నా కొక పేరు! మీ క్రియేటివ్ టాలెంట్ కిది ఛాలెంజ్! సరిగ్గా నాకు సరిపోయే పేరు పెట్టాలి!"

"కంటికి కనబడక ఫోనులోమాత్రం రాగాలు పలికించే నువ్వు టేలీరాగిణివి."

"టేలీ రాగిణి—"బాగుంది పేరు. ఇంకమీదట నా పే రదే, మీకు సంబంధించినంతవరకూ..." నవ్వుతూ ఫోన్ పెట్టేసింది.

మాకు దూరపు బంధువులు — చిన్నప్పటి నుంచీ తెలిసిన అమ్మాయి సత్యవతి హైదరాబాద్ లోనే ఉన్నట్లు గుర్తొచ్చింది. ఒకవేళ ఆ అమ్మాయా? చిన్నప్పటి నుంచీ అజ్ఞాతంగా నన్ను ప్రేమించి మనసులో మాట చెప్పలేక ఇలా ఫోన్లు చేస్తూందా?

ఎంతో ప్రయాసపడి అయిదారు గంటలు అందర్నీ అడిగి అడిగి సత్యవతి ఇల్లు చేరుకున్నాను. లోపలికి వెళ్ళగానే ఎదురయింది ఒక ముసలి వితంతువు—నుదు

టికి చెయ్యి అడ్డు పెట్టుకుని నిదానించి నన్ను చూసి "ఎవరూ— బుజ్జిగాడా?" అంది.

"అవునండీ!" అని కూచోమనకుండానే కూచున్నాను.

"ఏందయ్యో! ఇట్లొచ్చినావ్!" ఆశ్చర్యంగా అడిగింది. మా బంధువర్గమంతా ఇలాగే మాట్లాడ తారు. ఒకప్పుడు నా మాటలోనూ ఈ యాస ఉండేది. పట్టుదలతో పరిస్థితుల నెదిరించి చదువు కున్నట్లే ప్రయత్నించి, నా మాటల్లో యాస పోగొట్టుకోవటమే కాక, అగ్రవర్ణాలవాళ్ళను కొనే వాళ్ళందరి కంటె సలక్షణమయిన ఉచ్చారణ అలవరుచుకున్నాను.

"బాగున్నారా?"

"ఏందో, ఇట్లున్నాం."

"సత్యవతి ఉందా?"

"ఏందయ్యో! సత్తెవతి పేరడగబడితివి! దానికి లగ్గవయి మూన్నెల్లయినాది. దాని వూసెత్త బోక! కాపురం బుగ్గయిపోతాది. సెనిమిటి అను మానపు ముండాకొడుకు. ఇంతకీ ఒంటరిగ ఉంట న్నావా? అందుకనే సత్తెవతి, సీతామాలచ్మి యాది కొస్తున్ను లచ్చనంగ."

గభాలున లేచి వచ్చేశాను. కర్మ! పల్లెటూరి ముసలమ్మతో కూడా బుద్ధులు చెప్పించుకోవలసి వచ్చింది. ఇంకా నయం. ఎవరూ చూడలేదు. బయటికి తెలిసినంత వరకూ ఆవమానం అంతగా బాధించదు.

"బంయ్" మంటూ సాగింది విమానం. ఈసారి ఆ శబ్దం నాకు రొదలా అనిపించలేదు. మహా దేవన్ సంగీతంలా వినిపించింది. పెన్ టేబుల్ మీదకి విసిరేసి నేనే ఫోన్ దగ్గరికి ఉరికాను. అది మోగలేదు. నిరాశలాంటిది నాలో ఆవరించ బోతుండగా మోగింది.

"హలో!"

"ద ఈవినింగ్ ఈజ్ స్టిల్ యంగ్!"

"షెలీరాగిణి?"

"ఎస్! పాపం! నిన్న సత్యవతిని వెతుక్కుంటూ వెళ్ళారా? వాళ్ళ అమ్మమ్మ మెత్త మెత్తగా తిని పించిందా?"

"నీకెలా తెలుసు?"

"రెబెల్ తో మాట్లాడుతూ మాట్లాడుతూ మధ్యలో మాట్లాడుతున్నది మరిచిపోయి ఆ అమ్మాయి ముఖంలోకి చూస్తూ ఉండిపోయారు. మర్యాద కోసం ఒక్క నిముషం సహించిన రేబెల్ కనుబొమలు చిట్లించి "ఏమిటి, సార్?" అనేసరికి కంగారు పడిపోయి, ఒక దాని కొకటి మాట్లాడేశారు. స్టూడెంట్సంతా నవ్వారు."

ఆ సంఘటన తలుచుకుంటే నాకు అప్పుడు కూడా చెమటలు పట్టాయి. వర్మ...సస్పెన్షన్... పేపర్ న్యూస్... అవమానం... బాబోయ్!

"మువ్వు?"

"మీ షెలీరాగిణిని—మీరే ప్రాణంగా బతుకు తున్న దానిని."

"అంత ప్రాణమయితే ఒకసారి రాకూడదూ!"

"వస్తాను—పెళ్ళి చేసుకుంటానంటే..." నేను మాట్లాడలేదు. "పెళ్ళి" అనే రెండక్షరాలూ చెవిని పడితే, నేను మనిషిని కాను. నవ్వు ... ఫోన్ పెట్టేసిన చప్పుడు...

*   *   *   *


కళకళలాడుతూ తిరిగే ఆడపిల్లల్నీ, దర్జాగా వాళ్ళతో జంట కలిసి తిరిగే మగపిల్లల్నీ చూస్తూంటే నా ఆనందమేదో వాళ్ళంతా దోచుకుంటున్నారనే లాంటి బాధ కలుగుతుంది. నా కన్నీ ఉన్నాయి— రూపం, చదువు, ఉద్యోగం, సంపాదన వగైరాలు! నన్ను పారవశ్యంతో సిగ్గు లొలక బోస్తూ చూసే ఆడపిల్లలకీ, నాకొచ్చే ప్రేమలేఖలకీ లెక్కలేదు. అయినా నా కెందుకో ఈ శాపం!

విద్యార్థినీ విద్యార్థులతో మినీ బస్‌లో విజ్ఞాన యాత్రకి బయలుదేరాను. ఈ యాత్ర కూడా చదువులో ఒక భాగంగా చేశాం మేము. నాగా ర్జున మ్యూజియం చూసుకుని అమరావతి వెళ్ళ బోతూ, గుంటూరులో నైట్ హాల్ట్ పెట్టు కున్నాం. గవర్నమెంట్ గెస్ట్‌హౌస్‌లో దిగాం. అమ్మాయిలంతా ఒక గదిలో, అబ్బాయిలంతా ఒక గదిలో సర్దుకున్నారు. నాకు మాత్రం మంచమూ, పరుపూ ఇచ్చేసి, వాళ్ళంతా దుప్పట్లు పరుచుకుని పడుకున్నారు. నాకు నిద్ర రాలేదు. రిస్ట్‌వాచ్ చూసుకున్నాను. తొమ్మిదిన్నర — అప్పటికప్పుడు హైదరాబాద్ వెళ్ళిపోయి నా టెలిఫోన్ పక్కన ఉండా


చౌకబారు బ్రాండుకు వెళ్ళకండి

అత్యుత్తమ నాణ్యతను పొందండి

ఎలక్ట్రానిక్స్‌లో అద్భుతం




ఫిజి నేషనల్ ఆల్‌వరల్ ట్రాన్సిష్టర్. "మ్యాజిక్‌లైట్ మాడల్ ఎల్—82తో టూ ఇన్ ఒన్ టేపు" అమ్మకం వన్ను, ఉచిత బంగారం చేతి గడియారం గొలుసు పోస్టేజి మరియు 2 సంవత్సరాల గ్యారంటీతోపాటు రూ. 165/—టోకు అమ్మకం ధరకు మీ స్వంతం కాగలదు. 30 రోజుల్లోపల ఆమోదించ బడకపోతే పైకం వాపసు చేయబడుతుంది.

**H. M. TRADINGS (W-6)**
**Nirmalpuri, Delhi-110024.**



'మీరా' సీరియల్ రచయిత్రి లక్ష్మి డైరెక్టు నవలలు

**ప్రేమమందిరం** *** 12 రూ.

రవీంద్రకి తన చెల్లెలినిచ్చి వివాహం చేయాలని ఆయింటి పెద్దకోడలి తాపత్రయం. కానీ రవీంద్ర స్నేహశీలి ఐన విజయవైపు ఆకర్షితుడవుతాడు... గెలుపెవరిదో...?

**శాంతినిలయం** *** 15 రూ.

20 సం॥లు అల్లారుముద్దుగా పెంచిన కూతురు తన స్వంత కూతురు కాదనీ, తన కూతురు వేరే ఎక్కడో పెరుగుతోందనీ తెలిసిన ఆ తండ్రి పడే సంఘర్షణ!

**ప్రేమమూర్తి** *** 12 రూ.

తండ్రి చేసిన మోసంవల్ల-ప్రేమించి పెళ్ళాడిన నిర్మలకే దూరమై, చెల్లెలి భవిష్యత్తుకై-రోజాని వివాహం చేసుకోని రాజీ పడిన ప్రదీప్ జీవితంలో నిర్మల తిరిగి ప్రవేశిస్తే.....?

\+ + +

మీకు కావలసిన పుస్తకాల మొత్తం ధరలో ఒక రూపాయి తగ్గించి M.O. చేయండి. ఆ ఒక రూపాయికే వి.పి. పెట్టి పంపుతాము.

మా చిరునామా: ఆంధ్రప్రదేశ్ బుక్ డిస్ట్రిబ్యూటర్స్
3237, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్-500003.

అనిపించింది. నా టెలీరాగిణిని 'మిస్' చేస్తున్నాను.

ప్యూస్ వచ్చి "మీకు ఫోన్ వచ్చింది, సార్!" అన్నాడు. మరుక్షణం ఫోన్ అందుకున్నాను.

"హలో!"

"ది ఈవినింగ్ ఈజ్ స్టిల్ యంగ్." నా గుండెలో జలపాతాలు! మనసులో మురళీరాగాలు!

"ఎక్కడి నుంచీ?"

"మీ హృదయంలోంచి."

"అబద్ధం!"

"కాదు! వెతుక్కొని చూడండి ఉన్నానో, లేదో? అది సరే! చరిత్రాత్మకమైన మ్యూజియమ్ చూడటానికి వెళ్ళి శిల్పాలు చూడక ఆడపిల్లల వంక దొంగ చూపులు చూస్తారేం! ఇవేం బుద్ధులు!"

"నీ కెవరు చెప్పారు?"

"ఆహా చూడటంలో కాలు జారి పడ్డారుగా! పాపం! నొప్పి ఎలా ఉంది?"

"నిన్ను చూస్తే తగ్గిపోతుందట!"

"అలాగా! నన్ను చూస్తారు—ఆ తరవాత నన్ను పెళ్ళి చేసుకుంటారా? నేను ఎంతో అందంగా ఉంటానట! అబ్బాయిలంతా అంటారు."

నా గొంతు మూగబోయింది. అటువైపు ఉన్న గొంతు నవ్వింది. ఫోన్ పెట్టేసిన చప్పుడు.

గుంటూరుకి ట్రంక్‌కాల్ రావటానికి అవకాశం లేదు. పైగా ట్రంక్‌కాల్ అయితే ఆపరేటర్ వివరాలు చెపుతుంది. నా స్టూడెంట్స్‌లోనే ఎవరో ఒక అమ్మాయి అయి ఉండాలి. ఆ అమ్మాయి తప్పకుండా మెలకువగా ఉండితీరాలి! ఈ పాటికి రూంకి చేరుకుందో, లేదో? పిల్లిలా చప్పుడు చెయ్యకుండా అమ్మాయిల గదిలోకి వెళ్ళాను. అందరూ గాఢ నిద్రలో ఉన్నారు. పదిహేనుమందీ ఉన్నారో, లేరో లెక్క పెట్టుకున్నాను. అలా లెక్క పెడుతూంటే ఒకమ్మాయి చటుక్కున లేచి "ఏం కావాలి, సార్" అంది.

కంగారు పడిపోయాను. "ఏం లేదు, ఏం లేదు" అంటూ బయటికి పోబోతూ అబ్బాయిలు శ్రమ పడి సంపాదించిన మంచినీళ్ళ కూజా తన్నేశాను. ఆ అమ్మాయి లేచి గది తలుపులు ఫెడేల్మని వేసేసుకుంది. నా ముఖం మీద ఈడ్చి తన్నినట్లయింది. అవమానంతో చిన్న బుచ్చుకుంటూ పడుకోబోతుంటే, ఒక అబ్బాయి "మీరు కొంచెం బయటికి వస్తారా, సార్?" అన్నాడు.

"ఇప్పుడు కాదు. రేప్పొద్దున్న మాట్లాడుకుందాం!"

"అది కాదు, సార్! ఇప్పుడే అర్జంటుగా మాట్లాడాలి."

ఏమైనా పాలిటిక్స్ మొదలయ్యాయేమోనని లేచి అతడితో వరండాలోకి వచ్చాను.

ఇద్దరమూ పిట్టగోడమీద కూచున్నాము.

"సార్! మీ కొక రహస్యం చెపుతాను. మనసులో ఉంచుకోండి!"

'రహస్యం' అని వినగానే వచ్చే ఆసక్తితో "ఏమిటది?" అన్నాను.

"ఇక్కడ విద్యార్థులందరికీ అమ్మాయిలందరూ గర్ల్ ఫ్రెండ్స్, సార్! అంటే, ఒక్కొక్క అబ్బాయికీ ఒక్కొక్క స్నేహితురాలుంది. తన గర్ల్ ఫ్రెండ్ జోలికొస్తే ఏ అబ్బాయీ ఊరుకోడు. ఈ విషయంలో అబ్బాయిలందరూ ఒకటైపోతారు. ఆ తరవాత మీరు ప్రాణాలతో బయటపడరు. పడినా, లెక్చరర్ ఉద్యోగానికి పనికి రారు. మాలో ఆమాత్రం యూనిటీ — విద్యార్థి సమైక్యత ఉంది. ఆ మాత్రం లేకపోతే భారత పౌరులమని చెప్పుకోవటానికి సిగ్గుచేటు కదా, సార్! నేనయినా మీ మీద గౌరవంతో ఇదంతా చెపుతున్నాను, సార్! నాకు మీరంటే ఎలాంటి భయభక్తులో వేరుగా చెప్పక్కర్లేదు కదా, సార్!"


అతడు ప్రతి వాక్యానికీ చివర 'సార్' చేరుస్తున్నా ప్రతి అక్షరంలోనూ వెటకారం ధ్వనించేలా మాట్లాడాడు. దిమ్మెరపోయి చూస్తున్న నన్ను "ఇంక వెళ్ళి పడుకోండి!" అన్నాడు చిన్నపిల్లవాణ్ణి బుజ్జగిస్తున్నట్లు.

విద్యార్థులతో ఘర్షణ ఎలాంటిదో నాకు తెలుసు. అందుకే మనసు రగులుకుపోతున్నా ఒక్క మాట మాట్లాడలేకపోయాను.

• • • •

రాజమండ్రి గెస్టహౌస్—రాత్రి తొమ్మిదిన్నర. నాకు ఫోన్ వస్తుందనే ఆశ మనసులో—అందుకే


# ఎక్కువెందుకు చెల్లించాలి?



తక్కువ పెట్టుబడి పెట్టండి
ఎక్కువ ఆర్జించండి
నెలకొల్పుకోండి
లాట్రోఫాక్స్
కోపియర్ 99
జెరాక్స్

★ అద్భుతమైన రిప్రొడక్షన్
★ ఎయిర్ కండిషన్డ్ గది అక్కరలేదు
★ 3 కాపీలకు కేవలం 30 పైసలే ఖర్చు
★ విద్యుచ్ఛక్తి వినియోగంలో ఆదా
★ ఖచ్చితమైన మరియు సమర్థమైన విక్రయానంతర సర్వీసు

తదుపరి సమాచారానికి సంప్రదించండి:

**నేషనల్ ఇన్‌స్టిట్యూట్**

**ఆర్ టి పి బిల్డింగ్, జి. ఇ. రోడ్, రాయపూర్ (మధ్యప్రదేశ్), ఫోన్: 23923**

**రాలియా స్టీల్ అల్మైరా మరియు ఫర్నిచర్‌కు వాణిజ్య ఎంక్వైరీలు కోరబడుతున్నవి.**

ఫోన్ పరిసరాలలోనే తచ్చాడుతున్నాను.

ఫోన్ మోగింది... నా గుండె ఎగసింది.

ప్యూన్ చెప్పాడు ఫోన్ నా కని. రిసీవర్ అందుకున్నాను.

"హలో! రాజా స్పీకింగ్!"

"ద ఈవినింగ్ ఈజ్ స్టిల్ యంగ్!"

"ఎక్కణ్ణుంచి?"

"మీ కవితలోంచి రాశారుగా "పోసు రాగాలలో రూపు కట్టావూ" అని— చివరికి స్టూడెంట్‌తో తిట్లు తిన్నారా? ఛ! ఇంత బతుకూ బతికి! అయినా నిద్రపోతున్న అమ్మాయిల గదుల్లో దూరే బుద్ధేమిటి మీకు?"

ఇది కూడా తెలిసిపోయిందా? అయితే తప్పకుండా నా స్టూడెంటే! కానీ ఎక్కణ్ణుంచి ఫోన్ చేస్తూంది? నా చిన్నప్పటి ముద్దు పేరు ఎలా తెలుసు?

"నా ఎదురుగా వస్తే తెలుస్తుంది. ఆ బుద్ధేమిటో?"

"వస్తాను. నన్ను పెళ్ళి చేసుకుంటానని ఒక్క మాట చెప్పండి."

నా మౌనం. టెలిఫోన్ నవ్వు...ఫోన్ పెట్టేసిన చప్పుడు.

ఒక్క విషయం నా కర్థం కావడం లేదు. ఇంతకు ముందు కూడా నా ఫాన్స్‌లో అందమైన అమ్మాయిలు నన్ను పెళ్ళి చేసుకోమని ఎంతో ప్రాధేయపడ్డారు. అంగీకారం పొందలేపోయి నప్పుడు ఎంతో బాధపడేవారు. ఏడ్చేవారు. ఆ ఆశాభంగంలో నేనొక మోసగాడినైనట్టు నన్ను తిట్టారు కూడా. ఈ టెలిఫోన్ పెళ్ళి ప్రస్తావన రాగానే నేను మౌనం వహించినప్పుడల్లా సంగం పారే సెంయేరులా హాయిగా నవ్వుతుంది. ఈ అమ్మాయికి నిజంగా నన్ను పెళ్ళిచేసుకోవాలని లేదేమో? ఏదో తెలుసుకోవాలి! ఆ గెస్ట్ హౌస్‌లో ఎన్ని ఫోన్లు ఉన్నాయని ప్యూన్‌ని అడిగాను. ఒక్కటే అన్నాడు. అయితే ఆ అమ్మాయి తప్పకుండా బయటి నుంచి ఫోన్ చేసి ఉంటుంది. మళ్ళీ గెస్ట్ హౌస్‌కే రావాలి కదా పడుకోవటానికి. అందుచేత వెంటనే బయటికి వెళితే కనిపిస్తుంది. ఈ ఆలోచన వచ్చిందే తడవుగా రోడ్డుమీదికి కొచ్చాను. ఎలక్ట్రిక్ స్తంభపు నీడలో నిలబడి ఉంది ఒక అమ్మాయి. నన్ను చూసి అలా నీడలో ఒదిగి నిలబడి ఉంటుంది. బాగా దగ్గరగా వెళ్ళి ముఖంలోకి చూశాను. ఆ అమ్మాయి వెలుతురులోకి వచ్చి, పైట జార్చి వెకిలిగా నవ్వి "వస్తారా?" అంది. వెంటనే అర్థమయిపోయింది. నరాలన్నీ బిగుసుకు పోయాయి. ఆ అమ్మాయి దీనంగా, జాలిగా "ఏ.తో అక్కర్లేదు— ఒక్క పాతిక చాలు" అంది.

ఆ క్షణంలో నా మీద నాకు భరించరాని జుగుప్స కలిగింది. దీనంగా ఉన్న ఆ ఆడదాని ముందు నిలవలేక పోయాను. జేబులోంచి పాతిక రూపాయలు తీసి ఆ అమ్మాయి చేతిలో పెట్టి, ఏమంటుందో కూడా వినిపించుకోకుండా గిరున వెనక్కి తిరిగాను. గెస్ట్ హౌస్ గేట్ దగ్గిర నిలబడే ఉన్నాడు ఒక అబ్బాయి. నేను సమీపించగానే కన్నుకొట్టి నవ్వుతూ "అదేమిటి, సార్! బజారు సరుకుతో వ్యవహారం నడుపుతున్నారు? ఆరోగ్యం పాడవుతుంది. మీకు కావాలంటే హైక్లాస్ హోటల్స్‌లో హైక్లాసు అమ్మాయిలు దొరుకుతారు. ఖర్చు ఎక్కువ అవుతుందనుకోండి. అయినా మీరు భరించగలరు. కానీ, వెళితే మాత్రం తెల్లవారుఝామునే అయిదింటికల్లా వచ్చెయ్యండి. మనం అయిదున్నరకే బయలుదేరాలి" అన్నాడు.

ఒళ్ళు తెలీని కోపం వచ్చింది. "షటప్!" అని లోపలికి వెళ్ళి మంచం మీద పడుకున్నాను. దుప్పట్ల మీద పడుకున్న అబ్బాయిలు ఏదో గుసగుసగా మాట్లాడుకోవటం, నవ్వుకోవటం వినిపిస్తుంది. ఏం చెయ్యను?

• • • •

హంపీ చూడబోయే ముందు బళ్ళారిలో నైట్ హాల్ట్ ఏర్పాటు చేసుకున్నాం. స్టూడెంట్సందరూ మునిసిపల్ గెస్ట్ హౌస్‌లో రూమ్స్ సంపాదించుకున్నారు. నా కెందుకో వాళ్ళతో ఉండాలనిపించలేదు. మనసు చికాగ్గా ఉంది. నా స్నేహితుడి ఇంట్లో రెస్ట్ తీసుకుంటానని స్టూడెంట్స్‌తో చెప్పాను. వెళ్ళబోయే ముందు నన్ను పికప్ చేసుకోమన్నాను.


# ఇది మీకు చాలా ఉపయోగం

మీ నిత్య వ్యవహారాలకు 'వ్యవహార దర్శిని' అనే తెలుగు పుస్తకం మీకు చాలా ఉపయోగం. అందులో ఏదైనా ఆస్తి కొనేటపుడు తీసుకోవలసిన జాగ్రత్తలు, ఏదైనా ఉత్పత్తి, వ్యాపారం చేయాలంటే, దేనికె వరివద్ద ఎల్లాంటి లైసెన్సు తీసుకోవాలి, వివిధ జాతుల వివాహ విడాకుల నిబంధనలు, స్త్రీ పురుషుల ఆస్తి హక్కులు ఎవరితోనైనా ప్రమాదం రాబోతుంటే, పోలీసు రక్షణకు ఎవరికెలా వ్రాయాలి, ప్రభుత్వ ఉచిత యిండ్ల స్థలాలు పొందటానికి ఎవరికెలా ధరఖాస్తు వ్రాసి పంపుకోవాలి, నోట్లు దస్తావేజులు, ఒప్పందాల పత్రాలు, పిటీషన్లు, ఫిర్యాదులు, ఉత్తరాలు ఎలా వ్రాయాలి, వాటి వివిధ నమూనాలు, అనేక చట్టాల వివరాలు, ఇలాంటివెన్నో మీకుపయోగపడేలా, తెలిసేలా వ్రాయబడ్డాయి. 300 పేజీల పుస్తకం. ధర రూ॥ 12. పోష్టు ఖర్చు లదనం. దేశసేవ ప్రచురణలు, 2. ఇందిరా నగరు, వెంగళరావు నగరు టౌను కు సమీపాన, హైదరాబాదు-890 కు ఉత్తరం వ్రాసి మీ ఉపయోగానికో పుస్తకం వి.పి. పోష్టు ద్వారా వీలయినంత త్వరగా పొందండి

## అంబడిపూడి
సెక్సు విజ్ఞాన ప్రచురణలు

ప్రపంచంలోవున్న ఏకైక సెక్స్ లేబరేటరీ నిర్వహించిన డాక్టర్స్ మాస్టర్స్ - జాన్సన్, సెక్సాలజి ఎడిటర్ లెమన్ ఖోర్కు డాక్టర్ రాబర్ట్ చార్ట్‌హం పరిశోధనల ఆధారంగా దంపతులు ఆనందంగా తృప్తిగా జీవించడానికి, వివాహ జీవితం విజయవంతమై, ఆరోగ్యకర సంతానానికి, ప్రతి స్త్రీ, పురుషుని దృష్టిలో పెట్టుకొని రూపొందించబడిన పుస్తకాలు_తెలుగులో

1. గుప్తజ్ఞానం. వెలరూ.10/-
2. 1001 సిగ్గుపడే ప్రశ్నలు. వెలరూ.10/-
3. సెక్స్ విజ్ఞానం వెలరూ.10/-
4. గర్భమూ-గర్భనిరోధం 5/-
5. సెక్సులోపాలు-సర్దుబాట్లు 6/-
6. ఉద్రిక్తస్థానాలు-తృప్తికిమార్గాలు 6/-
7. కేళీ విలాసం 5/-

మిత్రులతో చెప్పుకోలేక, డాక్టర్‌తో చెప్పడానికి సిగ్గుపడి లోలోన కుంగిపోతున్న యువతీ యువకుల సందేహాలు సమాధానాల రూపంలో సెక్స్ విజ్ఞానం_నిరాశ_నిస్పృహ_ఆత్మహత్యలు నివారించి సంతోషంగా జీవించగల మార్గాలు. ప్రపంచమన్ని భాషల్లో అనువదింపబడిన పురాతన హిందూ సెక్స్ ప్రామాణిక గ్రంథం - మహర్షి

8. వాత్స్యాయన కామశాస్త్రం. 5/-

భారత మాజీ ప్రధాన న్యాయమూర్తి జి.డి. ఖోస్లా పుస్తకం ఇన్స్పిరేషన్‌తో వ్రాయబడింది స్త్రీ మానసిక పరిశోధకురాలు డాక్టర్ సైమన్ బిడివోవర్ ఆధారంగా హిందూ శాస్త్రాల ఆధారంగా.

9. స్త్రీలనాకర్షించడమెలా 4/-
10. పురుషులనాకర్షించడమెలా 10/-
11. ఆడది కోరేదేమిటి 4/-

రూపాయలు ఎమ్.ఒ. ముందుగా మని ఆర్డరు ద్వారా పంపిన వారికి రిజిష్టర్డు పోష్టులో పంపబడును. వి.పి.పి. పద్ధతి లేదు.

జలజ ప్రచురణలు విజయవాడ-3

నా ఫ్రెండ్ ఇంట్లోనూ ఫోన్ ఉంది. మాట్లాడుతూ మాట్లాడుతూ వాచీ చూసుకున్నాను. తొమ్మిదిన్నర. మాట్లాడుతున్నది మరిచిపోయి ఫోన్ వంక చూస్తూ ఉండిపోయాను. నా స్నేహితుడు ఆశ్చర్యంగా "అదేమిటి? ఫోన్ వంక అలా చూస్తారేం?" అన్నాడు. నే నేదో సమాధానం చెప్పటానికి ప్రయత్నించేలోగా ఫోన్ మోగింది. నా ఊపిరి ఆగింది. నా స్నేహితుడు ఫోన్‌లో మాట్లాడి, "ఫోన్ మీకు!" అన్నాడు.

సందేహం లేదు. ఆ అమ్మాయి నా స్టూడెంట్స్‌లో ఒకరు. లేకపోతే, బళ్ళారిలో నా ఫ్రెండ్ ఇంట్లో దిగానని తెలిసే అవకాశం లేదు. ఫోన్ అందుకున్నాను. "ద ఈవినింగ్ ఈజు స్టిల్ యంగ్!" ఆ కంఠం, ఆ మాటలూ వినగానే మనసు ఆనందంతో పరవళ్ళు తొక్కింది. నాకు తెలీకుండానే నే నా మాటలు వినటం కోసం ప్రతీక్షిస్తున్నా నన్న మాట. నా ఫ్రెండ్ ఇంట్లో దిగటం వల్ల ఈ రోజు ఆ మాటలు వినలేక పోతానేమో నని దిగులు ఉండి ఉంటుంది లోలోపల. అందుకే ఆ గొంతు వినీ వినగానే అంత ఆనందం పొందింది.

"శైలీరాగిణి?"

"ఎస్!"

"నే నిక్కడున్నట్లు ఎలా తెలిసింది?"

"అదేమిటి, సార్, మీ ఊపిరిలో ఊపిరినై మీ వెనువెంట వస్తూంటే ..."

నా గుండె గతి తప్పింది. ఒక్క క్షణం మాట రాలేదు.

"ఏమిటి, సార్! ఈ భావం పల్లవిలో ఎలా ఒదిగించుకోవాలా అని ఆలోచిస్తున్నారా?"

అల్లరి నవ్వు.

"ఎక్కడున్నావో చెప్పు — నేనే వస్తాను."

● ● ● ●

"ఎలక్ట్రిక్ స్తంభం కింద మాత్రం కాదు. అదేమిటి, సార్? చివరికి బజారు మనుషుల వెంట పడుతున్నారా? ఛీ! ఛీ! "

ఆ విషయంకూడా తెలిసిపోయిందా? అకస్మాత్తుగా మరుగుజ్జునయి పోయిన లాటి అనుభూతి. ఆ అమ్మాయిని నేను ... అదే! అసలు నాకు ఆ అమ్మాయి ఎవరో, అక్కడికి ఎందుకెళ్ళానంటే...

మాటలు కుదరటం లేదు. గంటలకొద్దీ అనర్గళంగా ఉపన్యాసి లిచ్చే నాకు ఒక్కొక్క సారి వాక్యాలే కుదరక పోవటం వింతగా ఉంటుంది.

"నాకు తెలుసులెండి. నాకోసం వెతుక్కుంటూ వెళ్ళి వెళ్ళి ఆ వేశ్యకి డాష్ ఇచ్చారు."

"అన్యాయం—నేను డాష్ ఇయ్యలేదు. బాగా దగ్గరగా వెళ్ళా నంతే!"

"రచయితలు—మీకు ఆ మాత్రం తెలియక పోతే ఎలా? ఉన్న నిజానికి కొంత కలర్ ఇస్తేకానీ కథలు రావు."

"అయితే ఇంతవరకు నువ్వు చెప్పే కబుర్లన్నీ కథలేనా?"

"నిజాలయి పోతాయి, మీరొక మాటిస్తే?"

"ఏమిటది?"

"నన్ను పెళ్ళిచేసుకుంటారా? నేను చాలా అందంగా ఉంటాను."

నా మౌనం! ఫోన్ పెట్టేసిన చప్పుడు.

నా ఫ్రెండ్ అడిగాడు ఎవరని. వివరంగా చెప్పాను.

"లక్కీ ఫెలోవి! భలే థ్రిల్లింగ్ ఎక్స్‌పీరియన్స్" అన్నాడు అభినందనలో ఈషిత్తు ఈర్ష్యకూడా జోడించి.

నేను అదృష్టవంతుణ్ణా? చాలా మంది ఆ మాటే అంటారు. నా జీవితంలో ఉన్న శాపం గురించి ఎంత మందికి తెలుసు? పోనీ, అలా అనుకోవటమే మంచిది.

ఆ రాత్రి శైలీరాగిణి నా కలలో కనిపించింది. చేతులు కళవి. పెదవులు హేమవి. జుట్టు లలితది. కళ్ళు... ఆ కళ్ళు మోనావి! నన్ను కోపంతో చూస్తున్నాయి.

ఉలిక్కిపడి లేచాను. ఇప్పుడు మోనా ఎందు కొచ్చింది నా కలలోకి? నే నసలు తన గురించి ఆలోచించటమే లేదు గదా! మనసు చికాకు పడింది. ఫ్రిజ్‌లో నీళ్ళు తాగి పడుకున్నాను.


మరునాడు హంపీ ప్రయాణం. జీవ నది తుంగభద్రను చూసి ముందుకు వెళ్ళాం.

చారిత్రక మహా పురుషుడు శ్రీకృష్ణ దేవరాయలు పరిపాలించిన మహా సామ్రాజ్యం—ఒకప్పటి మహాంధ్ర వైభవం! ఆ శిధిలాలు చూస్తూంటేనే శరీరం గగుర్పొడిచింది. అది ఆఖరు మజిలీ కావటం వల్ల కాబోలు స్టూడెంట్స్ అంతా చాలా హుషారుగా ఉన్నారు. విరూపాక్ష దేవాలయంలో ఒకచోట గోడ




తయారుచేయువారు
టెక్నోకాట్ సర్ఫెక్టెంట్స్
కోడూరు-516101.

ఇంటి సినిమా యంత్రం
(SILENT MOVIE)
ధర రూ. 150



సినిమా ఫిలిం రీళ్ళు కూడా మా వద్ద లభ్యమౌతాయి. ప్రొజెక్టర్ మరియు సినిమా ఫిలిం ధరల జాబితాకు సమగ్ర కేటలాగ్ పుస్తకానికిగాను రూ. 2 30 కు పోస్టేజి స్టాంపులు లేదా ఎం. ఓ. పంపండి ఇంగ్లీషులో మాత్రమే వ్రాయండి,

ఉత్పత్తిదారులు:
FILM COMPANY
(Established 1967)
Post Box No. 269
3, Thillaichidambara Nadar Street,
SIVAKASI-626123 Tamilnadu.




కున్న రంధ్రంలోంచి గోపురం నీడ తలక్రిందులుగా కనిపించటం ఆ నాటి శిల్పుల శాస్త్రీయ పరిజ్ఞానాని కొక చిన్న నిదర్శనం. కళాసంపద, మతం, శాస్త్రం, విజ్ఞానం, రాజకీయ పరిజ్ఞానం తొణికిసలాడే సభా మంటపాలు! ప్రజా సౌకర్యం గుర్తించిన ప్రభుతకు చిహ్నంగా రాతి కాలువలు!

విరూపాక్ష దేవాలయం చూసి రాగానే —

"చంద్రశేఖర, చంద్రశేఖర
చంద్రశేఖర పాహిమాం!" అని పాడా రెవరో—
వెంటనే "హేమమాలిని, హేమమాలిని —
అందమైనది హేమమాలిని" అని వెక్కిరించారు మరొకరు. గైడ్ చెప్పేది అతి జాగ్రత్తగా వింటూ నోట్ చేసుకుంటూనే అతడు చిన్నపిల్లవా డవటంవల్ల 'బాలరాజు' అని పేరు పెట్టి తెగ ఏడిపిస్తున్నారు.


"ఇదిగో! ఈ గేదె అమ్మమ్మే కృష్ణ దేవరాయలికి పాలిచ్చేది!" అని చెప్పి — "మేం కూడా ఈ ప్రదేశం గురించి ఇంత చెపుతున్నాం కదా, మరి నువ్వు సంపాదించిన దానిలో మా కింత వాటా ఇస్తావా" అని ఆ బాల రాజుని అల్లరి పట్టిస్తున్నారు. వీళ్ళ ఆనందోత్సాహంలో అతడూ ఒక భాగమై పోయాడు. అక్కడి శిలలూ, శిల్పాలూ కూడా వీళ్ళ అల్లరికి ప్రతిధ్వనించాయి.

సరిగమలు—వీణా వాదనలు—జలతరంగిణులు—మృదంగ రావాలు—కళాకారుడి ప్రతిభ బండశిలలలో ఎన్నెన్ని మోహన రాగాలు పలికిస్తోందో? రాణిగారి చెలికత్తెల స్నానాగారాన్ని ఆడపిల్లలు కుతూహలంగా చూస్తుంటే, మగపిల్లలు "వీళ్ళంతా పూర్వ జన్మలో రాణి గారి చెలికత్తెలు!" అని వెక్కిరించారు. ఆడపిల్లలు తడుముకోకుండా "అవును— అప్పుడు మీరంతా ద్వారపాలకులైన సేవకులు. లోపలి కెవ్వరూ రాకుండా మిమ్మల్ని గుమ్మాల దగ్గర కాపలా ఉంచేవాళ్ళం" అని సమాధానం చెప్పారు. ఘొల్లన నవ్వులు! చెరుకు గడలు కరకర నమిలే వాళ్ళు—శిథిల మందిరాల గవాక్షాలలో కూచుని ఈలలు వేసే వాళ్ళు—గజశాలల్లోకి వెళ్ళి ఏనుగుల్లా ఘీంకరించేవాళ్ళు.

చిందులు వేసే ఈ చైతన్యంలో... ఉరకలు వేసే ఈ ఉత్సాహంలో నా కేళీరాగిణి ఎక్కడుందో? ఆ అమ్మాయి నన్ను చూస్తోంది ఎప్పటికప్పుడు. కానీ, నేనే ఆ అమ్మాయిని చూడలేక పోతున్నాను. ఒకవేళ చూస్తున్నానేమో గుర్తుపట్టలేక పోతున్నాను.

హంపీ తర్వాత హైదరాబాద్ ప్రయాణమయి పోయాం.

(సశేషం)




దగ్గా? ఎగపోతనా?

తుమ్ములా?

పిత్తముచే ఏర్పడు సొగ, రొమ్ముకొట్టుకొనుట, గుండెనొప్పులు, భుజముల నొప్పులు, దేహమున నొప్పులు, మల విసర్జనము కాకుండుట, ఆకలి లేక మందగించుట, రుచి లేకుండుట, ఆడుక్కడుక్కు పడిశం విడువక తుమ్ములు వచ్చుట ముక్కులో నీరు గారుట, తలనొప్పి, దగ్గు, [illegible]వచ్చుట. ఎగపోతచే బలం తగ్గుట, గొంతులో గురగర శబ్ద పుట్టుట. శరీర బలహీనతచే ఒళ్ళు పెట్టక ఆయాసం. ఆస్మా ఆరంభ పెచ్చు సమయం దీని నుండి నివారణ పొందుటకు.

రెజువన్టోన్

ఉపయోగించండి, రక్తవృద్ధికి బలహీనతచే కృంగిపోయిన శరీరం, తేరుటకు శక్తినిచ్చు టానిక్ రెజువన్టోన్ 250 గ్రాం కొన్న బుడ్డి 1 కి ధర రూ. 25—00 తపాలా ఖర్చు ఇనాం. V.P.P. లో తెప్పించుకొనుటకు కావలసిన వానికి వ్రాయండి.

SARAVANA MEDICAL HALL (W.A.P.)
Pcst Box No. 109
453, Main Road, SALEM-636 6001.

# టెలి  రాగిణి

సి. ఆనందారామం

(క్రిందటి సంచిక తరువాయి)

## రాత్రి తొమ్మిదిన్నర —

"బంయ్" మంటూ వెళ్ళింది బొంబాయికి వెళ్ళే విమానం. ఆ శబ్దంకోసమే ఎదురు చూస్తున్నట్లు రాస్తున్న నా పెన్ ఆగిపోయింది. నా కళ్ళు ఆశగా ఫోన్‌వైపు చూశాయి. అది మోగింది. రిసీవర్ నా చేతిలో... నా గుండె నా గొంతులో...

"హలో ! రాజా స్పీకింగ్!"

"ద ఈవినింగ్ ఈజ్ స్టిల్ యంగ్!"

"టెలిరాగిణి?"

"నేనే ! కంగ్రాట్స్! టూర్ చక్కగా లీడ్ చేశారు."

"మీరూ ఉన్నారుగా— టూర్‌లో?"

"అదెవరు చెప్పారు మీకు?"

"మీ మాటలు!"

"అబద్ధం ! నేను పొరపాటున కూడా మీ టూర్‌లో ఉన్నానని చెప్పలేదు."

"అయితే లేరా?"

"లేనని కూడా చెప్పలేదు."

"మీ రెవరో, ఎక్కడుంటారో చెప్పండి, ప్లీజ్?"

"పేరు టెలిరాగిణి. వూరు మీ మనో సామ్రాజ్యం. ప్రస్తుతం ఉంటున్నది మీ హృదయ సింహాసనం మీద."

"ఏడిసినట్లుంది మీ కవిత్వం!"

"మీ దగ్గిర నేర్చుకున్నదే !"

నవ్వు...ఫోన్ పెట్టేసిన చప్పుడు.

డాక్టర్ వసంతలక్ష్మి ఎందుకో రుస రుస లాడుతోంది. ఆవిడ పేరుకీ, ఆవిడకీ ఏం సంబంధం లేదు. సిలిండర్‌లా ఉన్న స్థూలశరీరంమీద బొజ్జమీది ముడతలన్నీ కనపడేలా షిఫాన్ చీర కట్టి, అది జారి జారిపోతోంటే, కాళ్ళ కడ్డాలు పడుతోంటే, గమ్మత్తుగా ఒంటెలా నడుస్తుంది— ఎర్రటి లిప్‌స్టిక్ రాసిన లావుపాటి పెదవులు డేంజర్ సిగ్నల్స్‌లా ఉంటాయి.

నన్ను చూడగానే "చూడండి, ఈ అన్యాయం!" అంది చేతులూపుతూ.

"మీ రలా చేతులూపటం అన్యాయంగానే ఉంది" అనబోయి ఆగిపోయాను. ఆవిడని చూస్తే నాకు భయం. ఆవిడ చెప్పింది వింటానే గాని, ఎదురు మాట్లాడను. ఆవిడ మంచి పొలిటీషియన్ కూడా. యూనివర్సిటీ పొలిటిక్స్‌లో ఆవిడకి చెప్పుకో దగిన ప్రమేయం ఉంది.

"తొమ్మిదిన్నరకి వరండాలో లైట్లార్పేసి నా గదిలోకి పోయి పడుకుంటాను. బొంబాయికి వెళ్ళే విమానం చప్పుడు వినగానే, వరండాలో ఒక్క అమ్మాయిని కూడా ఉండనీయకుండా వాళ్ళ గదుల్లోకి తరుముతాను. నేనూ నా గదిలోకి పోయి పడుకుంటాను. అయినా లేడీస్ హాస్టల్ ఫోన్ బిల్స్ ఈసారి విపరీతంగా వచ్చాయని నన్ను సంజాయిషీ అడుగుతున్నారు. ఈ రాక్షసులు అర్ధరాత్రి కూచుని ఫోన్స్ చేస్తారని నాకేం తెలుసు? రాత్రి తెల్లవార్లు వీళ్ళకి కాపలా కాయాలంటే నా తరమా? ఫోన్ నా గదిలోకి షిఫ్ట్ చేయించమంటాను—అప్పుడు చెప్పుకుంటాను సంజాయిషీ అవసరమయితే..."

డాక్టర్ వసంతలక్ష్మి లేడీస్ హాస్టల్‌కి వార్డెన్ బాధ్యత తీసుకుంది. సాధారణంగా ఆవిడ మాటలు ఎప్పుడూ పట్టించుకోను కానీ, బొంబాయి వెళ్ళే విమానం ప్రస్తావన రాగానే నాలో కుతూహలం కలిగి ఆవిడ్ని మాటల్లోకి దింపి కొన్ని వివరాలు రాబట్టుకున్నాను.

లేడీస్ హాస్టల్లో ఫోన్ వరండాలో ఉంటుంది. న్యాయంగా దాన్ని వార్డెన్ మాత్రమే వాడాలి. వార్డెన్ పెర్మిషన్‌తో పేచేసి గర్ల్స్ కూడా వాడుకోవచ్చు. కానీ ఆ నంబర్ ఒక రిజిస్టర్‌లో రాయాలి.

రాత్రి తొమ్మిదిన్నర తర్వాత లేడీస్ హాస్టల్‌కి విజిటర్స్‌ని రానియ్యరు. అందుచేత అప్పటి వరకూ మెలకువగా ఉండే వసంతలక్ష్మి ఆ తర్వాత పడు కుంటుంది. గర్ల్స్‌ని కూడా ఎవరి గదుల్లోకి వాళ్ళని పంపేస్తుంది. ఏ పుస్తకమో చదువు కుంటూ అందులో మునిగిపోయే డాక్టర్. వసంత లక్ష్మిని బొంబాయి వెళ్ళే విమానం హెచ్చ రిస్తుంది, తొమ్మిదిన్నర అయిందని. గేట్‌దగ్గిర ఎప్పుడూ వాచ్‌మన్ కాపలా ఉంటాడు గనుక, పరాయివాళ్ళు లోపలికి వచ్చే ప్రస్తావనే లేదు.

ఇన్ని జాగ్రత్తలు తీసుకున్నా ఆ టెర్మ్ ఫోన్ బిల్ విపరీతంగా పెరిగింది. అందుకు పాపం డాక్టర్ వసంతలక్ష్మిని సంజాయిషీ అడిగారు. ఆవిడ చాలా బాధపడుతోంది. ఆ అల్లరి అమ్మా యిలలో ఎవరిని అనుమానించాలో ఆవిడకి బోధ పడటంలేదు. అంతా ఒక కట్టు. ఎవరినీ ఎవరూ బయటపెట్టరు! విద్యార్థి సమైక్యత!

నా టెలిరాగిణి తప్పకుండా హాస్టల్ స్టూడెంట్! సరిగ్గా ఆ టైమ్‌కి వెళ్తే రెడ్‌హేండెడ్‌గా పట్టు కోవచ్చు.

"డాక్టర్ వసంతలక్ష్మి! నేను లేడీస్ హాస్టల్ వాతావరణంలో ఒక కథ వ్రాయాలనుకుం టున్నాను. ఒకసారి మీ హాస్టల్‌కి రావచ్చా?"

"దానికేముందండీ! తప్పకుండా రండి!"

వెంటనే ఒప్పేసుకుంది.

ఆ మరునాడు లేడీస్ హాస్టల్ సందు మొదట్లో గడియారం చూసుకుంటూ నిలబడ్డాను, బొంబాయి వెళ్ళే విమానం వెళ్ళగానే హాస్టల్‌లోకి వెళ్ళాలని. విమానం రొద వినిపించింది. వెంటనే హాస్టల్‌లోకి వెళ్ళాను. గేట్ దగ్గర వాచ్‌మన్ లేడు. కాంపౌం డ్‌లో పూలమొక్కల మధ్య సిమెంట్ చప్టామైన ఒక అమ్మాయీ, ఒక అబ్బాయీ దగ్గిరగా కూచుని మాట్లాడుకుంటున్నారు.

"ఎవరది? వాచ్‌మనా?" అన్నాను. రూల్స్ ప్రకారం వాచ్‌మన్‌కి నా రాక తెలియ పరచాలి. నైట్ గౌన్‌లో ఉన్న ఆ అమ్మాయి రుద్రకాళిలా లేచి "హౌ డేర్! నా బాయ్‌ఫ్రెండ్‌ని వాచ్‌మన్ అని అవమానిస్తావా? వాచ్‌మన్ పక్కన అలా కూచుని మాట్లాడతానా నేను?" అని అరిచింది. ఆ అరుపులకి రకరకాల నైట్ గౌన్స్‌లో ఉన్న అమ్మాయి లంతా బయటి కొచ్చేశారు. నా కాళ్ళు వణికాయి. వాళ్ళలో తెలుగు స్టూడెంట్స్‌కూడా ఇద్దరున్నారు. ఒక అమ్మాయి నా మీద దయ తలిచి కుర్చీ తెచ్చి బయట వేసి "కూచోండి, సార్! ఇలా వచ్చా రేమిటి?" అని అడిగింది ఆశ్చర్యంగా.

"మీ వార్డెన్‌గారు లేరా?" అన్నాను లోలోపల

ఏడుస్తూ. ఈ అమ్మాయి గొడవతో నా ప్లానంతా పాడయింది. నా టెలిరాగిణి ఫోన్ చేసే టైమ్ దాటిపోయింది. ఇంట్లో ఉంటే కనీసం ఫోన్‌లో అయినా మాట్లాడేవాడిని ఆ అమ్మాయితో.

"ఆవిడ ఆస్పత్రి కెళ్ళారు."

"ఆస్పత్రికా? ఏం జబ్బు చేసింది?"

"జలుబు చేసింది."

"జలుబుకి ఆస్పత్రి కెళ్ళారా?"

"పెద్ద ముక్కు కదా! పెద్ద జలుబు చేసింది—అందుకని."

అందరూ ఒకరి ముఖాలు మరొకరు చూసుకుని నవ్వుకుంటున్నారు. ఔరా! వీళ్ళ గురుభక్తి!

"మరి మీ వాచ్‌మన్ ఏడి?"

"ఎవరో, ఎందుకో, ఎక్కడికో పంపించి ఉంటారు. టిప్స్ ఇస్తే వెళతాడు."

బాగుంది వాచ్‌మన్ డ్యూటీ!

"ఎందుకొచ్చారు, సార్!" మళ్ళీ అడిగింది నా స్టూడెంట్.

ఇంతమంది అమ్మాయిల మధ్య నాకు నిజంగా భయంగా ఉంది. ఇంచుమించు అందరూ నైట్‌గౌన్స్ లోనే ఉన్నారు. ఒక్కళ్ళుకూడా సంకోచపడటం లేదు.

"నేను...కథ కోసం...లేడీస్ హాస్టల్ వాతావరణం చూద్దామనీ..."

"మా హాస్టల్ వాతావరణమా? ఏముంటుంది, సార్?"

"ఎందుకు లేదూ? లక్ష్మమ్మ వండే రుచి లేని కూరలూ..."

"నీళ్ళు రాని పంపులూ..."

"పగిలిపోయిన బల్బులూ..."

'ఎందుకొచ్చానురా, దేవుడా!' అనుకుంటూ లేచి "వెళతాను" అన్నాను.

"ఒక ఇంటరెస్టింగ్ పాయింట్, సార్!"

"ఏమిటి?"

"అప్పుడప్పుడు మాలో మేము బాల్‌రూమ్ డాన్సెస్ చేసుకుంటాం. మీరు కథ రాస్తే అది రాయండి. ఆ మాత్రం మసాలా లేకపోతే, మీ కథ బోర్ కొడుతుంది. ఒక వేళ మీరుకూడా మా పార్ట్నర్‌గా రాదలుచుకుంటే మాలో ఎవరికీ అభ్యంతరం లేదు. అయితే ఎందుకు మా వార్డెన్ పెర్మిషన్ తీసుకోవాలి?"

'ఏం అల్లరి? ఎంత తొందరగా ఇక్కడినుంచి బయట పడితే అంత మంచిది.'

"వస్తాను" అని లేచాను.

"అప్పుడప్పుడూ వస్తూ ఉండండి, సార్! యు ఆర్ క్వైట్ చార్మింగ్!"

తెల్లబోయి చూశాను.

"అలా చూడకూడదు, సార్! థాంక్స్ చెప్పాలి!" నవ్వులు.

తల వంచుకుని హాస్టల్ గేటు దాటి బతుకు జీవుడా అనుకున్నాను.

ఆ మరునాడు నన్ను రిజిస్ట్రార్ తన రూమ్‌కి పిలిపించారు. అక్కడ మా డీన్, డాక్టర్ వసంతలక్ష్మి కూడా ఉన్నారు. ఏదో కొంప మునిగింది అనుకున్నాను.

"కూర్చోండి, డాక్టర్ రాజూ!" అన్నాడు రిజిస్ట్రార్ మర్యాదగానే. అందరి ముఖాలూ చూస్తూ అన్నాడు. 'కూర్చున్నాను. మా డీన్ గొంతు సవరించుకుని అన్నాడు:

"డాక్టర్ రాజూ! నిన్న మీరు లేడీస్ హాస్టల్‌కి వెళ్ళిఅక్కడి అమ్మాయిలని అల్లరి పెట్టినట్లు రిపోర్ట్ అందింది. బాధ్యత గల లెక్చరర్‌గా మీరు చెయ్య వలసిన పని కాదు ఇది!"

నా నెత్తిన పిడుగు పడినట్లయింది. "ఎత్తి ఎత్తి కాళ్ళేస్తే ఎంగిలాకుల్లో పడ్డా"యన్నట్లు ఏది జరుగుతుందని భయపడి, ఎన్నో అవకాశాలు ఎదురయినా ఎంత జాగ్రత్తగా ఉంటూ వచ్చానో, అదే ఎదురయింది. గొంతు తడారిపోతూ ఉండగా "నేను...నేను...కథ కోసం...డాక్టర్ వసంతలక్ష్మి గారి పెర్మిషన్ తీసుకుని ..." అని చెప్పటానికి ప్రయత్నిస్తుండగానే డాక్టర్ వసంతలక్ష్మి మిల్లు సైరన్ లాగ అరిచింది:

"వాట్ నాన్సెన్స్! నేను రమ్మంటే, అర్ధరాత్రి రమ్మన్నానా? అదీగాక, ఫోన్ చేసి వస్తా రనుకున్నాను. కానీ, ఇలా నేను లేని సమయంలో దొంగలా వస్తా రనుకున్నానా?"

నా ముఖంలో రక్తం ఆవిరై పోతూంది. పెదాలు తడారి పోతున్నాయి. తలెత్తి ఎవరి ముఖమూ చూడ లేక పోతున్నాను.







"మొన్న మొన్న డాక్టర్ వర్మ సస్పెన్షన్ సంగతి మీ కందరికీ తెలుసు. ఆ గొడవతోనే మన యూనివర్సిటీ బజారున పడిం దనుకుంటూంటే మీరుకూడా ఇలా ప్రవర్తిస్తే ఎలా? ఇందువల్ల మీ కొక్కరికే చెడ్డ పేరు రాదు—మొత్తం మన యూనివర్సిటీకే చెడ్డ పేరు వస్తుంది."

తీవ్రంగా అన్నాడు రిజిస్ట్రార్.

"నేను ..నేను.."

నాకేం చెప్పాలో తెలియటం లేదు. కథల్లో లాగా అక్కడి కక్కడ భూమిలోకి కూరుకు పోయినా బాగుండు ననిపించింది. ఆ అవమానం భరించలేకపోయాను. ఒక్కసారిగా తెగింపు వచ్చింది.

"నేను ఏ తప్పూ చెయ్యలేదు. కావాలంటే ఈ ఉద్యోగానికి రాజీనామా ఇచ్చేస్తాను." నా ముఖంలో ఏం కనిపించిందో మా డీన్ మెత్తబడి పోయాడు.

"డాక్టర్ రాజూ! అక్కడ ఏం జరిగిందో ఒక అమ్మాయి పూర్తి రిటెన్ రిపోర్ట్ ఇచ్చింది. అందుచేత మేము మిమ్మల్ని తప్పు పట్టడం లేదు. కారణాలు ఏమైనా మీ రలా ఆడ్ టైమ్స్‌లో లేడీస్ హాస్టల్‌కి వెళ్ళటం పొరపాటు. ఇంకెప్పుడూ అలా వెళ్ళకండి...ఇది ఫస్ట్ వార్నింగ్!"

గదిలోంచి బయటి కొచ్చేశాను. మనసు భగ భగ మండుతోంది. రాత్రి తొమ్మిదిన్నరకి తన బాయ్‌ఫ్రెండ్‌తో దర్జాగా మాట్లాడుతున్న అమ్మాయిని హాస్టల్‌లోంచి వెళ్ళగొట్టరా? కర్మ కాలి అది కళ్ళతో చూసిన లెక్చరర్‌కి వార్నింగ్ ఇస్తారా? ఆహా? ఏం డిసిప్లిన్?

* * * *

"బంయ్" మని వినిపించింది విమానం రొద. కోపంగా చూశాను ఫోన్‌వైపు. అది మోగింది. మొదట తియ్యకూడదనుకున్నాను. తియ్యకుండా ఉండలేకపోయాను.

"హలో!"

"ద ఈవినింగ్ ఈజ్ స్టిల్ యంగ్!"

"టు హెల్ విత్ యువర్ ఈవినింగ్! ధైర్యం ఉంటే ఎదురుగా వచ్చి కనపడు. లేకపోతే ఈ వెధవ్వేషాలు కట్టిపెట్టు."

అవతలి వైపునుంచి వచ్చిన ఫోన్ పెట్టేసిన చప్పుడు నా కోపంమీద చన్నీళ్ళు చల్లింది. నా చేతిలో రిసీవర్ వంక జాలిగా చూసుకున్నాను. ఏదో పోగొట్టుకున్నలాంటి ఫీలింగ్. నెమ్మదిగా రిసీవర్ క్రేడిల్‌లో పెట్టేశాను.

ఆ మరునాడు విమానం రొద వినిపించగానే రాయటం ఆపేసి ఫోన్‌వంక ఆశగా చూశాను. అది మోగలేదు. ఏదో శూన్యంతో నిండిపోయింది నా మనసు. తెలీరాగినే నన్నెంత వశపరచుకుందో అర్థమయింది. ఆ తర్వాత రాయలేకపోయాను. ఎలాగయినా ఆ మెత్తని గొంతు...సెలయేటి గలగలలాంటి ఆ నవ్వు...మరొక్కసారి వినాలని పించింది. ఎలా సాధ్యం అది?

ఆ సాయంత్రం నేను కాలేజీనుంచి ఇంటి కొచ్చేసరికి ఇల్లంతా బంధువులతో నిండి ఉంది.

అత్తయ్య, మావయ్య...ఆ వెనుక...అది మోనా! ఆమెనే చూస్తూ స్థాణువులా నిలబడిపోయాను. ఇద్దరమూ ఒకరి నొకరం చూసుకుని పదేళ్ళయింది. అప్పటికి మోనా పదిహేనేళ్ళది! ఇప్పుడు పాతికేళ్ళ సంపూర్ణ యౌవనంలో ఉంది. అయినా వెంటనే గుర్తుపట్టాను. ఇదివరకటికంటె ఎంతో అందంగా తయారయింది. నన్ను చూడగానే ఆ కళ్ళలోకి

తళుక్కుమని వచ్చే మెరుపు అలానే ఉంది.

పలకరింపుగా చిరునవ్వు నవ్వింది. ప్రతిగా వెంటనే నవ్వలేకపోయాను. మోనా ముఖం ముడుచుకు పోయింది. నాకు పరితాపం కలిగింది కానీ, ప్రతిస్పందన కలగటం లేదు.

మా కులాల్లో చిన్నతనంలోనే పెళ్ళిళ్ళు జరిగిపోతాయి. అలా మోనాకీ నాకూ నా పదో ఏటే పెళ్ళి జరిగిపోయింది. అప్పటికి మోనాకి అయిదేళ్ళు ఉంటాయేమో! నేను పట్టుదలగా చదువుకుని మెట్టు తర్వాత మెట్టుగా జీవితంలో పైకి వస్తున్నాను. మోనా అసలు పేరు మన్నమ్మ. 'మోనా' అనే పేరు నేను పెట్టిందే! మోనాకి పదేళ్ళు వచ్చేవరకూ ఇద్దరమూ కలిసి మెలిసి ఆడుకుంటూనే పెరిగాం! అప్పుడే ఆమెకి టాన్సిలెక్టమీ ఆపరేషన్ జరిగింది. ఆ ఆపరేషన్‌లో ఏ పొరపాటు జరిగిందో మోనా గొంతు శాశ్వతంగా మూగబోయింది. అందరమూ చాలా బాధపడ్డాం. అప్పటినుంచీ మోనా నన్ను మూగగా కళ్ళతో పలకరించటం నేర్చుకుంది. నన్ను చూడగానే ఆ కళ్ళలోకి ఆ మెరుపులు ఎక్కడినుంచి వస్తాయో నాకు అర్థమయ్యేది కాదు. మోనా అంటే నాకు అభిమానం లేకపోలేదు. కానీ, మూగ భార్యతో జీవితం పంచుకోవాలంటే మాత్రం ఏదో అసంతృప్తి. నా భార్య ఇంతో అంతో చదువుకున్నది కావాలి. నాతో సాహిత్య విషయాలు చర్చించాలి! కనీసం నే రాసే కథలూ, పాటలూ అర్థం చేసుకోగలిగేపాటి సహృదయమయినా ఉండాలి. సాహితీ సభలకీ, సమావేశాలకీ వెళ్ళినప్పుడు "ఈమె నా భార్య" అని సగర్వంగా పరిచయం చేసుకోగలిగి ఉండాలి. ఇవి నా కనీసపు కోర్కెలు!

ఈ సంఘర్షణతోనే ఇన్ని సంవత్సరాలుగా మోనాని చూడలేకపోయాను. ఎందరెందరో నన్ను ప్రేమించి పెళ్ళి చేసుకుంటామని వచ్చినా, మరొకరిని పెళ్ళి చేసుకోలేకపోయాను.

నా తిరస్కారం మోనాని దారుణంగా గాయపరుస్తుందని నాకు తెలుసు. నిస్సహాయుణ్ణి. మావ మాట్లాడుతున్నాడు. . .

"ఏందయ్యో, అల్లుడూ! వూరి దిక్కే రాకపోతివి? ఎన్నాళ్ళని బిడ్డ నింట్లో ఉంచుకొనేది? గిదిగో, నీ పెండ్లాం, నీ ఇష్టం..."

'దైవ మిచ్చిన భార్య' లో చలం మాటలు గుర్తొచ్చాయి. భర్త కిష్టం ఉన్నా, లేకపోయినా తన కుతుర్ని లాక్కొచ్చి అల్లుడి కాళ్ళ ముందు పడేసి పోతాడు తండ్రి. అక్కడితో తన బాధ్యత తీరిపోయిం దనుకుంటాడు.

సమాజంలో స్త్రీల ఈ నిస్సహాయ పరిస్థితి నాకూ కష్టంగానే ఉంటుంది. నేనూ ఎన్నో కథలలో స్త్రీ జనాభ్యుదయాన్ని ప్రబోధించాను. కానీ...

సమాధానం చెప్పకుండా నా గదిలోకి వచ్చాను. చేతుల్లో ముఖం పెట్టుకుని కుర్చీలో కూచున్నాను. వెనకనుంచి భుజంమీద చెయ్యి పడింది. ఎవరిదో వూహించగలను. తల ఎత్తలేదు. ఆ చెయ్యి నా చిబుకం పట్టుకుని నా ముఖం తన వైపుకి తిప్పుకుంది.

ప్రేమపూర్వకమైన ఆ స్పర్శని తిరస్కరించలేకపోయాను. నేను భయపడినట్లు ఆ కళ్ళలో నీళ్ళు లేవు. విశాలమైన ఆ కళ్ళు నా కళ్ళలో ఏదో వెతుక్కుంటున్నాయి. అంతలో నన్ను వదిలి ఎడంగా కూచుని కాగితం, కలం తీసుకుని ఏదో రాసి నా ముందు ఉంచింది.

"రాజా! నీకు భారంగా ఒక గుదిబండలాగా ఉండాలని ఇక్కడికి రాలేదు. చివరిసారిగా నీ నిర్ణయం తెలుసుకోవాలని వచ్చాను. నువ్వు మరొకరిని పెళ్ళి చేసుకోవాలనుకుంటే నీ దారికి అడ్డు రాను. నేనే విడాకు లిచ్చేస్తాను. నా అదృష్టం నాది. ఎలాగో బతకలేకపోను. . సమాధానం చెప్పు.

—నీ మోనా..."

ఉత్తరం ఒకటికి పదిసార్లు చదువుతూ ఉండిపోయాను. రకరకాల ఆలోచనలు... విడాకులు? ఒక్కసారిగా విముక్తి. రంగు రంగుల అందమైన లోకం నా ముందు...నేను మగవాణ్ణి. నా జీవితం బాగానే జరిగిపోతుంది బహుశా. కానీ మోనా విషయం? అన్నింటికంటె నన్ను చూడగానే మోనా కళ్ళలో కనబడే మెరుపులు కావాలి నాకు. అలాటి మెరుపులు మరో కళ్ళలో చూడగలనా?

ఏదో చప్పుడయి అటు చూశాను. మోనా తను పెట్టె చేత్తో పట్టుకుని గుమ్మం దాటుతోంది. పెద్ద పెద్ద ఆ కళ్ళనిండా నీళ్ళు. నోటితో మాట్లాడ లేకపోయినా, ఆ కళ్ళు దిగులుగా వీడ్కోలు చెపుతున్నాయి. భరించలేకపోయాను. చటుక్కున వెళ్ళి గుమ్మానికి అడ్డుగా నిలబడ్డాను. బేలగా నన్ను చూస్తున్న మోనా చేతుల్లోంచి పెట్టె లాక్కుని మూలకి విసిరేశాను.

"నువ్వు వెళ్ళద్దు. నాకు విడాకు లియ్యక్కర్లేదు...నువ్వే కావాలి నాకు!"

ప్రేమగా అనాలని అనుకున్నా గొంతులో అపస్వరాలు పలికాయి. చేతులు చాపాను. నా చేతుల్లోకి వచ్చింది. భుజంమీద తల ఆనించుకుంది. ఆమె వెచ్చని కన్నీళ్ళు నా భుజం తడుపుతున్నాయి. మనసులో వెనుకటి అనురాగం తలఎత్తగా ఆప్యాయంగా ఆమె జుట్టు నిమురుతున్నాను.

"బంయ్" మని రొద చేస్తూ వెళ్ళింది విమానం. నా చేతుల్లోని మోనాని తోసేసి ఫోన్ దగ్గిరికి పరుగు తీశాను. అది మోగలేదు. దానివంకే చూస్తున్నాను, ఆశతో.

"ద ఈవెనింగ్ ఈజ్ స్టిల్ యంగ్." ఉలికి పడ్డాను. ఈ మాటలు వినిపించింది ఫోన్‌లోంచి కాదు. మోనా పెదవులలోంచి. బిత్తరపోయి నేను చూస్తోంటే నవ్వింది. సెలయేటి గలగల లాంటి నవ్వు.

"నువ్వు...నీకు..."

"అంతగా తెల్లబోకండి, సార్! గబగబ ముడులు విప్పేస్తాను. ఒక డాక్టర్ తెలివితక్కువవల్ల గొంతు పోయింది. తరువాత మరో డాక్టర్ ప్రతిభ వల్ల నోరు వచ్చింది. తమరు నన్ను చూడటానికి రాకపోవడంతో నా అభిమానం గాయపడి నాకు నోరు వచ్చిన విషయం మీకు తెలియనీయలేదు. మంచి టీచర్ సహాయంతో చదువుకుని మైసూరు యూనివర్సిటీకి డైరెక్ట్‌గా బి. ఎ. కి కట్టాను, ఫస్ట్ క్లాసులో పాసయ్యాను. మీ యూనివర్సిటీలోనే ఎం. ఎ. ఫిలాసఫీలో చేరాను. లేడీస్ హాస్టల్లో చేరాను. మీ స్టూడెంట్ మధులత నాకు ప్రాణ స్నేహితురాలు. అలా ఎప్పటి సంగతులు అప్పుడు తెలుసుకున్నాను. టూర్‌లో కూడా ఎస్. టి. డి. లలో మాట్లాడుకునేవాళ్ళం. చిట్టచివరగా ప్రధానమయిన విషయం. మీరు మీ టెలీరాగిణితో కాని, మరొకరితో కాని "నిన్ను పెళ్ళి చేసుకుంటాను" అని ఉంటే నే నసలు మీకు కనపడి ఉండేదాన్ని కాదు..ఆమాట అనలేదు కనుక, మీ దగ్గిరకి వచ్చాను. "ద ఈవెనింగ్ ఈజ్ స్టిల్ యంగ్ అనే మాటకి అర్థం అప్పుడు స్ఫురించింది, ఇంకా కాలాతీతం కాలేదు అని...

నా మూగ మోనా రాగాలు పలుకుతోంది.

నా టెలీరాగిణి మూగబోయింది.

మోనాని ఆప్యాయంగా హత్తుకొంటూనే నా ఫోన్ వంక చూశాను, బెంగగా!

(సమాప్తం)

